
18 సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం 25 డిసెంబర్ 2024
పేజీలు : 10



క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు

# క్రిస్మస్ శుభాకాంక్షలు

## తెలిపిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24): క్రీస్తు పుట్టినరోజు సందర్భంగా క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ప్రేమ ,దయ, శాంతి మార్గాలను చూపిన క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి ఆచరణీయమన్నారు. క్రిస్మస్ ను ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని ఆయన అన్నారు.క్రిస్టియన్ సోదర,సోదరీమణులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన...

# అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

- డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి
- ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుమేరకు ర్యాలీ, నిరసన
- అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ



జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం సమర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



కొంగరకలాన్లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబరు 24) : భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని, ఆయన అహంకారపూరిత వ్యాఖ్యలకు దేశ ప్రజలు తగిన బుద్ధిచెప్పాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు మంగళవారం నాడు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొం గరకలాన్ కూడలిలో గల డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి చల్లా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రంగారెడ్డి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వచ్చి కలెక్టర్ సి. నారాయణరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన చల్లా నర్సింహ్మారెడ్డి... కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు

మిగతా 2లో



మీడియాతో మాట్లాడుతున్న డీసీసీ చీఫ్ చల్లా నర్సింహ్మారెడ్డి

## దరఖాస్తుదారులతో మర్యాదగా వ్యవహరించండి

### కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/షామిర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ః ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో భాగంగా దరఖాస్తుదారుల నుండి వివరాలు సేకరిస్తూ, సౌమ్యంగా మరియు ప్రశాంతంగా వ్యవహరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అధికారులను ఆదేశించారు. మంగళవారం, మూడు చింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామం, లింగాపూర్ గ్రామ తండాలలో సర్వేను పరిశీలించిన కలెక్టర్, మొబైల్ యాప్ ద్వారా సమాచారం నమోదు ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు.అధికారులు యాప్ పనితీరు గురించి తెలియజేస్తూ, ఫోటోలు సేవ్ అవ్వడంలో సమయం ఎక్కువగా పడుతోందని వెల్లడించారు. దీనిపై కలెక్టర్, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో ఆర్అండ్‌బి ఈఈ శ్రీనివాసమూర్తి, తహసీల్దారు నర్సింహారెడ్డి, ఎంపిడిఓ వత్సలా దేవి,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కటికెల గోపి, నాయకులు సింగం భాస్కర్, వట్టెం శ్రీను,పంచాయతీ కార్యదర్శి శోభారాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో ఏసీబీకి చిక్కిన

# అవినీతి అధికారులు చర్లపల్లి జైలుకు తరలింపు

- ఏసీబీ దాడులతో బెంబేలెత్తిపోతున్న అవినీతి అధికారులు
- సీఎం రేవంత్ రెడ్డి జిల్లాలో పెరిగిపోతున్న అవినీతి



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ః వికారాబాద్ జిల్లా తాండూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు అధికారులను ఏసీబీ అధికారులు మంగళవారం నాడు కోర్టులో హాజరు పరచగా కోర్టు ఆదేశాల మేరకు ఏసీబీ అధికారులు వారిని చర్లపల్లి జైలుకు తరలించారు.రెండు రోజుల క్రితం ఒక భూ సమస్య పరిష్కారం కోసం ఒక వ్యక్తి నుంచి ఐదు లక్షల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న విషయం తెలిసిందే. సబ్ కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్టేటివ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న దానయ్య,సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న మనిక్ రావు లను అరెస్ట్ చేశారు. ఏసీబీ అధికారులు సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు వారిని తమ అధీనంలోనే పెట్టుకొని వాటివారి ఇళ్లల్లో కూడా తనిఖీలు చేశారు. గతంలో ధానయ్యపై అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు అనేక ఫిర్యాదులు ఉన్నాయి.మానిక్ రావు పై కూడా ఎన్నో ఫిర్యాదులు ఉన్నాయి.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వికారాబాద్ కలెక్టర్ గా చేసిన నిఖిత రెడ్డికి చాలా చనువుగా ఉంటూ ఎన్నో అక్రమాలకు పాల్పడినట్టు ఫిర్యాదులు ఉన్నట్టు తెలుస్తోంది.కొన్ని రోజులు నుంచి వీరి ఇద్దరిపై నిఘా పెట్టిన ఏసీబీ అధికారులు పకడ్బందీగా దాడులు చేసి పట్టుకున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే గా ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం దుద్యాల ప్రాంతానికి చెందిన ఒక భూ సమస్య పరిష్కారం కోసం వీరు లంచం డిమాండ్ చేసి తీసుకోవడం తో రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయారు. ఇలాంటి అవినీతి చేపలు ఏడాది కాలంలోనే వికారాబాద్ జిల్లా ప్రాంతంలో అక్కడక్కడ పట్టుబడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే అవినీతికి అంతులేకుండా పోయిందని సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ఇద్దరు అధికారులు అరెస్ట్ కావడం,జైలు పాలు కావడంతో తాండూరు ప్రాంతం తోపాటు వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా అవినీతి అధికారుల్లో గుబులు మొదలయ్యింది.తాజాగా మంగళవారం నాడు కొన్ని మండలాలకు చెందిన తహశీల్దార్ లు కార్యాలయాలకు వెళ్లకుండా డుమ్మా కొట్టారు.ఏదేమైనా అవినీతి అధికారులను ఏసీబీ అధికారులు పట్టుకోవడం తో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.ఇలాంటి అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే

## అర్హులందరికీ పక్కా ఇండ్లు : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 24) : ఇందిరమ్మ ఇంటి సర్వే ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అదికారులకు సూచించారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చించోడ్, దేవునిపల్లి గ్రామాలలో ఎంపిడివో బన్సిలాల్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇంటి సర్వే తీరును ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్బంగా అధికారులతో కలసి గ్రామంలో పర్యటించి సర్వేలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇండ్లు లేని పేద వారిని కలసి వారికి భరోసా కల్పించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని, ఇందుఉలో ఏ మాత్రం అనుమానాలు పెట్టుకోవద్దన్నారు. అధికారులు గ్రామాల్లోనికి వచ్చినపుడు వారికి పూర్తి సమాచారం అందించాలన్నారు. అధికారులు లబ్దిదారుల వివరాలను యాప్‌లో నమోదు చేయడం పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని, పేదల అభివృద్ధి కోసం పనిచేసే ప్రభుత్వమన్నారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే కోట్ల మంది ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత పాలించిన పాలకులు వారి కుటుంబం బావుంటే చాలనుకున్నారని, పేదలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పదేళ్ల కాలంలో పపేదలకు ఒక్క ఇల్లు కూడా నిర్మించి ఇవ్వకుండా దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని అందుకే ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినా ప్రజా సంక్షేమానికి ఏమాత్రం ఇబ్బంది కలగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. అధికారులు ఇండ్లు లేక ఇబ్బంది ఎదుర్కుంటున్న ప్రతి పేదవారికి ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల్‌రాజ్ గౌడ్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనునాయక్‌తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# తాళంవేసి ఉంటే చాలు...ఆ ఇల్లంతా గుల్లే

## ▶▶ దొంగతనానికి పాల్పడిన నిందితుడి అరెస్టు ▶▶ 14 తులాల బంగారం స్వాదీనం





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 24) : అతగాడికి తాళంవేసి ఉన్న ఇల్లు కనిపించిందంటే చాలు ఆ ఇల్లు గుల్ల కావాల్సిందే.. పట్టపగలే తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనానికి పాల్పడటం అతనికి వెన్నతో పెట్టిన విద్య. ఇదే తరహాలో షాద్‌నగర్ పట్టణంలో తాళం వేసి ఉన్న ఇంట్లో చొరబడి అడ్డంగా దోచుకుపోయిన నిందితున్ని పోలీసులు 24 గంటల లోపే పట్టుకుని కటకటాలవెనక్కి పంపించారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పట్టణ సిఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ కేసుకు సంబందించిన వివరాలు వెల్లడించారు. పట్టణంలోని విజయ్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్న శ్రీనివాస్ రెడ్డి ఎప్పటిలాగే ఇంటికి తాళం వేసి సోమవారం ఉదయం ఉద్యోగానికి వెళ్లిపోయాడు. కాగా తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడటం అలవాటు ఉన్న షాద్‌నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్న జడ్చర్ల మండలం చిట్టిబోయిన్‌పల్లి తండాకు చెందిన మూడావత్ శివప్రసాద్ కన్ను ఆ ఇంటిపై పడింది. ఇంకేముంది తెలివిగా తన వద్ద ఉన్న రాడ్ సహాయంతో తాళం పగలగొట్టి బీరువాలో దాచివున్న 18 తులాల బంగారు ఆభరణాలు ఎత్తు కెళ్లాడు. ఉద్యోగం ముగించుకుని సాయంత్రానికి ఇంటికి వచ్చిన శ్రీనివాస్ రెడ్డి ఇంటి తాళం విరిగిపోయి ఉండటాన్ని గమనించాడు. తీరా ఇంట్లో కెళ్లి చూస్తే బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు కనిపించలేదు. ఈ విషయమై సోమవారం షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించిన షాద్‌నగర్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి సాంకేతిక ఆధారాలతో 24 గంటలు గడచేలోపే నిందితున్ని అదుపులోనికి తీసుకుని విచారించారు. పోలీసు విచారణలో తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలు చేస్తానని నిందితుడు ఒప్పుకోవడంతో అతని వద్ద నుండి 14 తులాల బంగారం స్వాదీనం చేసుకుని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పట్టణ సిఐ తెలిపారు. శంషాబాద్ డిసిపి రాజేష్, అడిషనల్ డిసిపి రామ్‌కుమార్, సైబరాబాద్ క్రైమ్ డిసిపి నర్సింహ్మా, అడిషనల్ డిసిపి శ శాంక్ రెడ్డి, షాద్‌నగర్ ఎసిపి ఎన్‌సిహెచ్ రంగస్వామి పర్యవేక్షణలో పట్టణ సిఐ విజయ్ కుమార్ నేతృత్వంలో అతి తక్కువ సమయంలో కేసు చేదనలో చురుకుగా వ్యవహరించిన విచారణాదికారి డిఐ ఎస్ వెంకటేశ్వర్లు, డిటెక్టివ్ ఎస్ఐ శరత్‌కుమార్, కానిస్టేబుల్‌లు మోహన్, కరుణాకర్, జాకీర్, రాజు, రఫీలకు ఉన్నతాధికారుల ద్వారా రివార్డు అందిస్తామని సిఐ తెలిపారు.

## రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన...

# అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** రాజ్యాంగం ద్వారా సంక్రమించిన సర్వ హక్కులను వాడుకొని రాజకీయంగా ఎదిగిన అమిత్ షా అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఉద్దేశించి పార్లమెంట్‌లో రాహుల్ గాంధీపై చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజలంతా ముక్తఖంఠంతో ఖండించాలని ఆయన అన్నారు. కేంద్రమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని నర్సింహ్మారెడ్డి విమర్శించారు. వెంటనే దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

అమిత్ షాకు అహంకారం నెత్తికెక్కింది : వీర్లపల్లి శంకర్

నిర సన కార్యక్రమంలో భాగంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం మంత్రి హోదాలో ఉన్న అమిత్ షా చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజల మనోబావాలను తీవ్రంగా దెబ్బ తీశాయని, అమిత్ షాకు అహంకారం నెత్తికెక్కిందని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోరుతూ తన జీవితాన్నే పణంగా పెట్టిన దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్‌ను అవమాన పర్చేలా అమిత్ చేసిన వ్యాఖ్యలను ప్రజలు తీవ్రంగా పరిగణిస్తున్నారని, మనుధర్మ శాస్త్రాన్ని నమ్మే పార్టీలో ఉంటూ... సబ్బండవర్గాలకు సమన్యాయాన్ని అందించే రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను, ఆయన పార్టీని దేశ ప్రజలు రాజకీయంగా బొందపెడతారని చెప్పారు. అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన అమిత్ షాపై చర్యలు తీసుకోని వెంటనే ఆయనను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అర్థిక నేరగాళ్లకు అమిత్ సా అండగా నిలుస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో భాగంగా... రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ అనితారెడ్డి, మాజీ మంత్రి కొండ్రు పుష్పలీల తదితర నాయకులు అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ... మాట్లారు. మరోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాకుండా బొంద పెట్టాలని వారు దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు మల్ రెడ్డి రాంరెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి పామెన భీంభారత్, కాంగ్రెస్ పార్టీ నేతలు గౌరీ సతీష్, ఏనుగు జంగారెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు సులోచన, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎన్ఎస్ఎయుఐ. యువజన కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జస్ట్ బేక్ బేకరీని ప్రారంభించిన మాజీ మంత్రి సబితా రెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 24): జిల్లెలగూడ స్వాగత్ గ్రాండ్ కాంప్లెక్స్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన జస్ట్ బేక్ బేకరీ నీ మాజీ మంత్రి సబితా రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ స్వాగత్ గ్రాండ్ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జస్ట్ బేక్ బేకరీ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి హాజరై ఆమె చేతుల మీదగా మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మీర్పేట్ భారత రాష్ట్ర కమిటీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు బోక్క రాజేందర్రెడ్డి, సిద్ధాల లావణ్య బీరప్ప, మధురి సురేఖ రమేష్, నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిరూర్ బాలరాజు, యువనాయకుడు రామణ్,మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత బాలరాజ్, కార్యకర్తలు బేకరీ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్‌లో పర్యటించిన రాష్ట్ర మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 24): బడంగ్పేట్ లో రాష్ట్ర మాజీ మంత్రి స్థానిక నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మంగళవారం కార్పొరేషన్ పరిధిలో పర్యటించారు. గాంధీనగర్ చౌరస్తా వెడల్పు చేసి సర్కిల్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మునిసిపల్ కార్పొరేషన్లో పర్యటిస్తూ బడంగ్పేట్ నుండి నాదర్గుల్ వెళ్లే రహదారిని పరిశీలించారు. రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి రోడ్డు పనులు పూర్తి చేయాలని ఎందుకంటే మార్చి వస్తే మంజూరైన నిధులు రద్దు అవుతాయని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా సర్కిల్ ఎక్కడైతే ఏర్పాటు చేస్తున్నారో రోడ్డు వెడల్పు చేసి ప్రజలకు అనుకూలంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్ పి సరస్వతి, ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్, బి ఆర్ ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రామ్ రెడ్డి, నాయకులు పెద్దబావి ఆనందరెడ్డి, కర్రే బల్వంత్ లిక్కీ కృష్ణారెడ్డి, గట్టు మైహిపాల్, మహేందర్ రెడ్డి, ఎస్సీసీల అధ్యక్షుడు పుట్టగొళ్ళ సంతోష్ కుమార్, కార్పొరేటర్లు, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, కాలనీవాసులు, మహిళలు, కోఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24): కడ్తాల్ మండలం సాలార్‌పూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్‌కు ప్రభుత్వం ద్వారా మంజూరైన 30వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మంగళవారం కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్ బాధిత కుటుంబీకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వర్గాల ప్రజలు అనారోగ్యంతో ఆపద వస్తే కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకొని సీఎం సహాయనిధిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్ , సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యానాయక్, నాయకులు పాండు శ్రీను, టిక్‌లాల్, శ్రీను, భీమన్ తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

### మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యుడు చామకూర మల్లారెడ్డి



మేడిపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 24): పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్ల లో 2 కోట్ల 36 లక్షల నిధులతో డ్రైనేజీ, సిసి రోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం మేడ్చల్ శాసనసభ్యుడు చామకుర మల్లారెడ్డి చూట్టారు. మంగళవారం మేయర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో ఆయా డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ శాసనసభ్యులు మల్లి పెద్ది సుధీర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, స్థానిక కార్పొరేటర్లు పాల్గొని అభివృద్ధి పనుల ప్రారంభించారు. పీర్జాదిగూడ నగర పాలక సంస్థ ను తెలంగాణ రాష్ట్రంలోనే నెంబర్ వన్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే మల్లారెడ్డి అభినందించారు. అన్ని డివిజన్లోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ డివిజన్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ పీర్జాదిగూడ కార్పొరేషన్ ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ త్రిలేశ్వర్ రావు, డిఈ సాయినాథ్ గౌడ్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు. మహిళా నాయకురాలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అమిషా రాజీనామా చేయాలి

- నిరసన చేపట్టిన కాంగ్రెస్ నాయకులు
- అంబేద్కర్‌కు వినతి పత్రం అందజేత



నిరసన తెలుపుతున్న నాయకులు

బషీరాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 24):
బషీరాబాద్ మండల కేంద్రంలో కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ ఉభయసభలో కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్ బదులు దేవుడు జపం చేసిన పుణ్యం వచ్చేదని వ్యంగ్యంగా అవమానించడం హేమమైన చర్యగా తీసుకొని, అమిత్ షా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కే నర్సింలు గౌడ్,లక్ష్మణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, వైస్ చైర్మన్ చందర్ నాయక్ డైరెక్టర్ మునీర్ అహ్మద్, నరేష్ రాథోడ్, సత్యం, వాల్మీకి నరేష్,అనిల్ కుమార్ గౌడ్, మాజీ ఎంపిటిసి నరేష్ చౌహాన్, సిద్ధార్థ్ మదని, ఖలీద్, హనుమంతు, యూత్ ప్రభంజనం నాయకులు శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు అందరికీ ప్రభువు

### క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై మధుసూదన్ రెడ్డి



పూడూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 24): క్రిస్మస్ పండగ ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాలను తీసుకురావాలని ఎస్ఐ మధుసూదన్ రెడ్డి తెలిపారు. క్రిస్మస్ పండుగని పురస్కరించుకుని పూడూర్ మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యేసుక్రీస్తు ప్రంపంచ సర్వమత స్థాపనకై కృషిచేసిన మహానీయుడు అని కొనియాడారు. ప్రజలంతా సంతోషంగా ఉండాలని కులాలకు మతాలకు అతీతంగా పండగలను జరుపుకోవాలన్నారు. శాంతి దూత,శత్రువులను మిత్రులుగా మార్చి, వారి జీవితంలో ప్రేమను నింపారని తెలిపారు. ప్రతి ఒక్కరు శాంతి మార్గంలో పయనించేలా ప్రేమను చూపిన ప్రపంచ శాంతికి మార్గం వేసిన ఆదర్శప్రయుడని అన్నారు .మండలంలోని క్రిస్టియన్ సోదర సోదరీమణులు అందరూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా, ఆనందోత్సాహల మధ్య జరుపుకోవాలని కోరారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కొడంగల్, డిసెంబరు 24 (మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కేఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కొడంగల్ నియోజకవర్గంలోని క్రైస్తవ సోదరులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన విందులో అధికారులు, ప్రజాప్రతినిధుల పాల్గొన్నారు. క్రైస్తవ సోదరులతో కలిసి కేక్‌ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చీల ఫాస్టర్‌లు, యువజన క్రీడల జిల్లా అధికారి హన్మంత్‌రావు, కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ కృష్ణంరాజు, మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, కొడంగల్, బొంరాస్‌పేట్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్.ప్రశాంత్, నర్సిములుగౌడ్, వికారాబాద్, నారాయణపేట జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లు రాజేశ్‌రెడ్డి, వార్ల విజయ్‌కుమార్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సంజీవ్‌రెడ్డి, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారులపై దాడి క్షమించరాని నేరం

- నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి : టీజీటిఏ - టిజిఆర్ఎస్ఏ







మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24): జవహర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ కట్టడాల తొలగింపు సమయంలో కాప్రా రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్‌పై దాడిని టీజీటిఏ మరియు టిజిఆర్ఎస్ఏ ఖండిస్తూ, ఇలాంటి చర్యలు క్షమించరాని నేరం అన్ని పేర్కొన్నారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. టీజీటిఏ రాష్ట్ర అధ్యక్షుడు రాములు, సెక్రటరీ జనరల్ పూల్ సింగ్, జనరల్ సెక్రటరీ పాక రమేష్, టిజిఆర్ఎస్ఏ ప్రెసిడెంట్ రాంరెడ్డి, ఇతర నాయకులు విలేకరుల సమావేశంలో అధికారుల భద్రతకు కఠినమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిపాదనలు: 1. దోషులపై కఠిన చర్యలు. 2. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు. 3. విధి నిర్వహణలో ఉన్న అధికారులకు భద్రత. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ సిబ్బంది, టీజీటిఏ, టిజిఆర్ఎస్ఏ నేతలు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా...

- తోటకూర వజ్రేష్ యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24): తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్షా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని టీ.పీ.సీ.సీ. ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ హామీ ఇచ్చారు. మంగళవారం మేడ్చల్ కలెక్టర్ కార్యాలయం వద్ద సమగ్ర శిక్షా ఉద్యోగులు వజ్రెష్ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయంలో ఉద్యోగులకు జరిగిన అన్యాయాన్ని ప్రస్తావించారు. అన్ని వర్గాలకు నష్టం కలిగించిన పరిస్థితులను ఇప్పుడిప్పుడే పూరిస్తూ సమస్యలు పరిష్కరిస్తున్నామని, సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి

- అమిత్ షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి
- ఘట్‌కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్ కుమార్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (డిసెంబర్, 24): భారత రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ అంబేద్కర్‌ను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని ఘట్‌కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సూర్య ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఒక కులానికో మతానికో ప్రాంతానికో భాషాకో ప్రతినిధికాదని ఆయన ఒక విశ్వ మానవుడని, పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను మంత్రి పదవి నుండి తప్పియాలని డిమాండ్ చేశారు. ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంబేద్కర్‌ని సర్వోన్నతమైనటువంటి మేధావిధిగా కీర్తిస్తుంటే మన దేశ పాలకులు మాత్రం తులనాడుతున్నారని అవేధన వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు మరల పునరావృతమైతే బిజెపి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన అన్నారు.

# నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించిన కౌన్సిలర్లకు ధన్యవాదాలు : మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి

### మున్సిపాలిటీలో రూ. 2.30 కోట్ల అభివృద్ధి పనులకు తీర్మానం

కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్, 24):నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి అధ్యక్షతన సాదారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 20 వార్డుల అభివృద్ధి పనుల కోసం రూ. 2.30 కోట్లతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు ఇతర పనులకు తీర్మానం జరిగింది.మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్లలో మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కృషి చేసిన కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అందరి సహకారంతోనే సాధ్యమని, ఇదే తీరును కొనసాగించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ కే. చంద్రశేఖర్, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కొంగరకలాన్ నిరసన ర్యాలీకి తరలిన కాంగ్రెస్ నాయకులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24): రాజ్యసభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రస్తావన పట్ల అవహేళనగా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన నిరసన ర్యాలీకి మాడ్గుల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళారు. ఆలిండియా కాంగ్రెస్‌కమిటి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే పిలుపు మేరకు కొంగరకలాన్‌లోని అంబేద్కర్ విగ్రహం నుండి రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీలో వారు పాల్గొన్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బికెఆర్ తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటాలతో జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వేలసంఖ్యలో తరలివచ్చి అమిత్‌షాకు వ్యతిరేకంగా నినాదాలు చేసినట్లు తెలిపారు. అనంతరం పార్టీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు సభ్యులు, టిపిసిసి ముఖ్య అధికారప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్, ఇతర ప్రాంతాల ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి మెమొరాండం అందజేసినట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో మాడ్గుల మండలానికి చెందిన ఆర్కపల్లి మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, సూధిని సునితకొండల్‌రెడ్డి, విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, మాడ్గుల తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, మార్కెట్‌కమిటి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జఠావత్ లాలునాయక్, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, రాత్లావత్ రఘునాయక్, కిషన్‌సింగ్‌తో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నట్లు వివరించారు.

# హాజిపల్లి రైతుల సమస్య తీర్చండి – ఎమ్మెల్యే సమక్షంలో జిల్లా కలక్టర్‌కు వినతి



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 24) : మా పట్టా భూములు కాస్తా ఆన్‌లైన్ రికార్డులో అసైండ్ భూములుగా మార్చారని, ఎంతో కాలంగా సమస్య పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నామని ఇప్పటికైనా తమ ఆవేదన అర్ధం చేసుకుని సమస్య తీర్చాలంటూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో జిల్లా క లెక్టర్ నారాయణ రెడ్డి ని హాజిపల్లి గ్రామ రైతులు కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు జిల్లా కలెక్టర్‌కు తమగోడు విన్నవించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత హాజీపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కింద తీసుకుని నూతన పట్టాదారు పాసుపుస్తకాలు జారీచేశారని, అయితే ఆ పాసు పుస్తకాల్లో పట్టా భూమి స్థానంలో అసైండ్ భూమి అని వచ్చిందన్నారు. ఈ విషయాన్ని వెంటనే అప్పటి కలెక్టర్ కు తెలుపగా మరుసటి నాడే ప్రొసీడింగ్‌లు జారీ చేసి మరోమారు నూతనంగా పాసుపుస్తకాలు అందించారన్నారు. అయితే ఆ పుస్తకాల్లో సదరు భూములు పట్టా అని వచ్చినా ఆన్‌లైన్ రికార్డుల్లో మార్పు జరగలేదని వాపోయారు. ఎంతో కాలంగా సమస్యతో సతమతమవుతున్నామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు త్వరలోనే విచారణ జరిపి సమస్య తీరుస్తామని హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. జిల్లా కలెఎక్టర్‌ను కలసిన వారిలో హాజిపల్లి గ్రామ మాజీ డిప్యూటి సర్పంచ్ సింగారం సుదర్శన్, సీనియర్ జర్నలిస్ట్ గణేష్‌లతో పాటు రైతులున్నారు.

# వ్యాయామ విద్యతో మానసిక వికాసం : కొందుర్గు ఎస్సై కృష్ణయ్య

కొందుర్గు, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 24) : వ్యాయామ విద్యతో మానసిక వికాసం పెంపొందుతుందని కొందుర్గు ఎస్సై కృష్ణయ్య అన్నారు. షాద్‌నగర్‌లో నిర్వహించిన మెమోరియల్ సౌత్ ఇండియా కరాటే మరియు కుంగ్‌ఫూ పోటీలలో బాగంగా ఎస్సై మాట్లాడుతూ... వ్యాయమ విద్య బాలలకు చిన్నప్పటి నుండి నేర్పించినట్లయితే దేహ దారుడ్యంతో పాటు బౌతిక, మానసిక ఉత్సహం పెంపోందుతాయని అన్నారు. భవిష్యత్తులో ఎప్పుడైన ఆపద ఎదురైనప్పుడు ఆత్మరణకోసం వ్యాయమ విద్యతో పోరాడవచ్చని విద్యార్థులకు సూచించారు. క్రీడల వల్ల ఆరోగ్యవంతమైనా జీవితం అలవడుతుందని ఆయన తెలపారు. చదువుతో పాటు క్రీడలలోశ్రద్ధ వహించాలని పెర్కొన్నారు. క్రీడలలోమొదటి స్థానంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు షఫీన్, వేధాంశ, వైష్ణవి, మేఘన, మైథిలిలను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థుల అభివృద్ధి కోసం తమవంతు సహాయసహకారాలు అందిస్థానని ఎస్సై తెలిపారు.



# మాడ్గులను మున్సిపాలిటిగా మార్చితే త్వరితగతిన అభివృద్ధి

## – రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24): కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డుగ్రహిత దివంగత సూధిని జైపాల్‌రెడ్డి చొరవతో మాడ్గుల మండలం కృష్ణా తాగునీరు, సొంత భూమి కేటా యింపుతో ప్రభుత్వజూనియర్ కళాశాల నిర్మాణం వంటి సుస్థిర అభివృద్ధికి నోచుకున్నట్లు రేవంత్ మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్ అన్నారు. మాడ్గుల అభివృద్ధికి అప్పట్లో సూధిని జైపాల్‌రెడ్డి కృషిచేస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మాడ్గుల మండలంపై ప్రత్యేక శ్రద్ధ చూపి అంతర్గత డ్రైనేజీలు, రహదారుల నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు మంజూరుచేయడం జరిగిందని తెలిపారు. మాడ్గుల మండల కేంద్రంలో భాస్కర్ మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ మాడ్గుల గ్రామపంచాయతిని మరింత అభివృద్ధి చేసే దిశగా మండల కేంద్రాన్ని మున్సిపాలిటిగా మార్చేందుకు అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డిలు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ద్వారా కృషిచేస్తుంటే కొందరు స్వార్ధనాయకులు అడ్డుకోవాలని చూస్తున్నట్లు భాస్కర్ వివరించారు. ఇప్పటికైనా స్వార్ధ రాజకీయాలు సల్పుతున్నవారు వీలైతే మాడ్గుల గ్రామపంచాయతి అభివృద్ధికి కృషిచేయాలే తప్ప విఘాతం కలిగించవద్దని ఆయన కోరారు.


# సిపిఎం పార్టీ మండల నూతన కమిటీ

## మండల కార్యదర్శిగా బుట్టి బాలరాజ్



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24): సిపిఎం పార్టీ మండల కమిటీని ప్రకటించారు. సిపిఎం పార్టీ మండల ఏడవ మహాసభలను కందుకూరు మండల కేంద్రంలో కామ్రేడ్ కొమ్మగల్ల బిక్షపతి ఆవరణంలో చిందం అజయ్య,, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులతో కలిసి జండా ఆవిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ సెక్రటేరియట్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, జగదీష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులపై అనేక నిర్బంధాలు కొనసాగుతున్నాయని, నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతులు కార్మికుల పొట్ట కొట్టే విధంగా పెట్టుబడిదారుల కొమ్ముకోస్తున్నారని, మతోన్మాదాన్ని పెంచి పోషించి వారికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిని సిబిఐ ఈడి ల పేరుతో వేధిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఇప్పటివరకు ఒకటి రెండు మినహా మిగతా హామీలను అమలు చేయలేదని దయ పెట్టారు. అనంతరం మండల సెక్రెటరీగా కామ్రేడ్ బుట్టి బాల్ రాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా రావి చెట్టు చందు, అంకగళ్ళ కుమార్, బుడ్డీరపు శ్రీనివాస్, నోముల నరసింహ, ఎస్. కృష్ణ, నరసింహ, శ్రీశైలం లను కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ ఏడవ డివిజన్‌లో వీధిదీపాలను ఏర్పాటు చేయించిన కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఏడవ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. మంగళవారం కార్పోరేషన్ లోని ఏడవ డివిజన్ పీ అండ్ టీ కాలనీ 60 ఫీట్ల రోడ్డులో వీధిదీపాలను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లోని ఏడవ డివిజన్‌లో ప్రజలకుకనీస మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పని చేయడం జరుగుతుందని వివరించారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం పనులను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పీ అండ్ టీ కాలనీ అధ్యక్షులు నదీమ్, రాజు, అఫ్జల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి చౌరస్తాలో జంక్షన్ ఏర్పాటు చేయాలని కమిషనర్‌ను కోరిన కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగి చౌరస్తాలో ఆవు విగ్రహం వద్ద మున్సిపల్ నిధులతో జంక్షన్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డిని కౌన్సిలర్ ఉషారాణి కోరారు. ఈ మేరకు కౌన్సిలర్ ఉషారాణి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ.. స్థానికంగా జంక్షన్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. జంక్షన్ లేని కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. ఈ మేరకు కౌన్సిలర్ సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.

## కేంద్రమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేసి

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు క్షమాపణ చెప్పాలి

● సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ● జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 24):కేంద్ర హోంమంత్రి అమిత్ షా మరియు బిజెపి పార్టీకి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి మాట్లాడే అర్హత లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు. బిజెపి సొంత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు ఈ వ్యాఖ్యలు చేయడం జరిగింది. ఇది పూర్తిగా అనుచితం. అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలి అని ఆయన పేర్కొన్నారు.మంగళవారం ఏఐసీసీ మరియు రాష్ట్ర పిసిసి ఆదేశాలతో, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జులు, అనుబంధ సంఘాల నాయకులు మరియు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అంతకు ముందు తూముకుంట మున్సిపల్ కేంద్రంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేంద్రమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి, మేడ్చల్ మాజీ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మహిళా కార్యదర్శి సరిత, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.మండల, మున్సిపల్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కార్పొరేషన్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ సభ్యులు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వంపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు తక్షణం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు.

# బస్తీ దవాఖానాల్లో మెరుగైన సేవల కోసం దిశానిర్దేశం

● మెడికల్ ఆఫీసర్లకు సమగ్ర మార్గదర్శనం ● మెడికల్ ఆఫీసర్లు బాధ్యతాయుతమైన సేవలు అందించాలి ● డా. టీ. రఘునాథ స్వామి



సమావేశంలో మాట్లాడుతున్న డిఎం అండ్ ఎచ్ఓ రఘునాథ స్వామి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. టీ. రఘునాథ స్వామి ఆధ్వర్యంలో బస్తీ దవాఖానాల్లో నియమితులైన మెడికల్ ఆఫీసర్లకు మంగళవారం దిశానిర్దేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం బస్తీ దవాఖానాల కార్యాచరణ, అందిస్తున్న వైద్య సేవలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా సాగింది. డా. రఘునాథ స్వామి మాట్లాడుతూ, బస్తీ దవాఖానాలు ప్రజలకు అత్యంత అవసరమైన ఆరోగ్య సంరక్షణను అందించే కేంద్రమైనందున, మెడికల్ ఆఫీసర్లు బాధ్యతాయుతంగా సేవలు అందించాలి అని సూచించారు. గర్భిణి ల ఆరోగ్యం కోసం ఏఎన్సీ (అంతెనాటల్ కేర్) సేవలు, నిర్ధారణ పరీక్షలు (తెలంగాణ డయగ్నొస్టిక్స్), ఓపి సేవలు, మరియు నాన్ కమ్యూనికబుల్ డిసీజ్ (ఎన్‌సీడీ) చికిత్సలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన పేర్కొన్నారు. మెడికల్ ఆఫీసర్లు తమ పనివేళలను ఖచ్చితంగా పాటించి, రోగుల అభివృద్ధి కోసం నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ఉందని ఆయన వివరించారు. ప్రజల నమ్మకాన్ని చూరగొనడం, వారి ఆరోగ్యం కోసం నిరంతరం కృషి చేయడం మా ముఖ్య లక్ష్యం అని డా. రఘునాథ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో డా. సరస్వతి, జిల్లా టీకాల అధికారి, మంజుల రాజేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి (ఎన్‌హెచ్‌ఎమ్) పాల్గొన్నారు. ఈ కార్యక్రమం బస్తీ దవాఖానాల సేవలను బలోపేతం చేయడం, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించడం లక్ష్యంగా కొనసాగుతోంది.

# కేంద్ర మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసన



అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న బహుజన్ సమాజ్ పార్టీ, అంబేడ్కర్ యువజన సంఘాల నాయకులు

కొడంగల్, డిసెంబరు 24 (మేజర్ న్యూస్): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ గురించి కేంద్ర మంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు సరైనవి కావని బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ సంఘాల నాయకులు నిరసన తెలిపారు. బహుజన్ సమాజా పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి పిలుపు మేరకు మంగళవారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చెట్టు కింది సాయిలు, అంబేడ్కర్ యువజన సంఘం కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు మాట్లాడుతూ అంబేడ్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాను మంత్రి వర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే పదవుల్లో కొనసాగుతూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. డీవీఎంసీ జిల్లా సభ్యుడు దస్తప్ప మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి హక్కులు కల్పించిన అంబేడ్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని, వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలన్నారు. అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా అధ్యక్షుడు లింగంసాయిలు, అంబేడ్కర్ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, ప్రజా ఉద్యమ నాయకులు గౌరగళ్ల కృష్ణ మౌర్య, బహుజన నాయకులు అన్నారం సాయిలు, చిన్నయ్య, రేణుక, కృష్ణ, పవన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లెపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే



దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24)ః

దోమ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలనలో గ్రామ కార్యదర్శి వెంకటేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు విస్లావత్ రమేష్ నాయక్, దొడ్ల మధురయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెవ్వలి చెన్న కృష్ణయ్య, కుమ్మరి మల్లయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

## గుండె పోటుతో ఎంబిబిఎస్ విద్యార్థిని మృతి



మేఘన (ఫైల్ ఫోటో)

వికారాబాద్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24)ః ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మృతి చెందిన సంఘటన వికారాబాద్‌లోని మహావీర్ ఆసుపత్రిలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే.. సోమవారం సాయంత్ర విద్యార్థిని మేఘన (18) కళాశాల ఆవరణలో షెటిల్ ఆడుతున్న క్రమంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. దీంతో తోటి విద్యార్థినిలు, కళాశాల సిబ్బంది ఉటాఉటిన ఆసుపత్రి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడ విద్యార్థినిని వైద్యులు పరిశీలించగా మార్గమద్యలోనే మృతి చెందినట్లు గుర్తించారు. మృతురాలు మేఘన హైదరాబాద్ నివాసి. ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం గత మూడు నెలల క్రితమే మహావీఆర్ మెడికల్ కళాశాలలో ప్రవేశం పొందినట్లు తెలుస్తుంది.

## కేంద్రం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి

● దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి



యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ః

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగబద్ధమైన మంత్రిపదవి నుండి భర్తాఫ్ చేయాలని తాండూరు స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వినతి పత్రం అందిస్తూ బడుగు బలహీన వర్గాల వ్యతిరేక ప్రభుత్వమైన బిజెపి ప్రభుత్వం పై నిరసన తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ పలువురు మండల కాంగ్రెస్ శ్రేణులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమిత్ షా,అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలని తీవ్రంగా ఖండించారు.ప్రజలకు రాజ్యాంగం ద్వారా ప్రాథమిక హక్కు లను కల్పించిన చరిత్ర అంబేద్కర్ దేనని అన్నారు.అమిత్ షా దూరహంకారానికి నిదర్శనమని విమర్శించారు. వెంటనే అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యాలాల పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,వికారాబాద్ జిల్లా మాజీ కో అప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ, తాండూరు కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు అనిల్ కుమార్,బీసీ సెల్ అమృతప్ప,హన్మంతు, జెక్కెపల్లి మహిపాల్ మాజీ సర్పంచ్ మధుసూధన్ రెడ్డి,అగ్గనూర్ వెంకట్ పగడియల్ రఘురామ్ రెడ్డి,వికాస్ జోషి ,గ్రామ కమిటి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ నాయి,ఉపాధ్యక్షులు శేఖర్,ఉమేష్,బలరాం, ఎల్లప్ప,నాగప్ప, కాంట్రాక్టర్ అంజిలయ్య,నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లికి సర్కారు సాయం

● చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



నవాబుపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ః మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య మండలానికి చెందిన లబ్దిదారులకు మంజూరైన 85 కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణలో పేదింటి పెళ్లికి సర్కారు ఆర్థిక సాయంతో తోడు నిలుస్తున్న రాష్ట్రం తెలంగాణ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య సామ వెంకటరెడ్డి, రామ్ రెడ్డి, నాగిరెడ్డి, వడ్డె రాములు, శ్రీనివాసరెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు తాసిల్దార్ జయరాం, తదితరులు పాల్గొన్నారు.

# రాంనుంతల పెద్దతాండలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24): ఆమనగల్లు మండలం రాంనుంతల పెద్ద తాండ ఇమ్మానుయేల్ బైబిల్ చర్చ్‌లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చర్చి పాస్టర్లు కేతావత్ శ్రీధర్‌నాయక్, భూక్యానాయక్, లక్ష్మణ్‌నాయక్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు తాజా మాజీ సర్పంచ్ సోనాశ్రీనునాయక్, మాజీ ఎంపిటిసి సరితపంతునాయక్‌లు పాల్గొని క్రైస్తవ సోదరులతో కలిసి సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ ఏసుక్రీస్తు జీవితం కరుణ, దయా, ప్రేమకు గుర్తింపుగా నిలిచిందన్నారు. క్రీస్తు పుట్టినరోజు వేడుకలైన క్రిస్మస్ పండుగను ప్రతిఒక్కరు ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చర్చి సంఘం సభ్యులు, తాండవాసులు పాల్గొన్నారు.

# యావత్ దేశ ప్రజలందరికీ కేంద్ర మంత్రి అమిత షా క్షమాపణ చెప్పాలి

- ఎప్పటికీ మా భగవానుడు బాబా సాయిబాబా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్..
- సామాన్యులా జీవితాలకి స్వర్గం చూపిన మహానాయకుడు.
- డా..బి అరు అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు... అమిత షా రాజీనామా చేయాలి
- మీ నిర్లక్ష్యం వైకరి తగ్గించుకోవాలి...
- తెలంగాణ రాష్ట్ర బీఎస్పీ కోఆర్డినేటర్ బడంగ్పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్






బాలాపూర్ మేజర్ న్యూస్ ( డిసెంబర్ 24): ఎప్పటికీ మా భగవానుడు బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కరే,ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి బేషారత్తుగా దేశ ప్రజలందరికీ కేంద్ర మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని రంగారెడ్డి జిల్లా బహుజన సమాజ్ అధినేత కలిసి రాష్ట్ర కోఆర్డినేటర్ బిఎంసి డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా ఆధ్యర్యంలో బహుజన సమాజ్ పార్టీ అధినేత్రి బెహెన్జి మాయావతీ ఆదేశానుసారం బడంగ్పేట్ లో బారీ నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది. భారతదేశ పార్లమెంట్ సాక్షిగా అమిత షా కేంద్ర హోమ్ శాఖ మంత్రి తన బాద్యత మరిచి బారత రాజ్యాంగ నిర్మాత, సామాన్యులా జీవితాలకి స్వర్గం చూపిన మహానాయకుడు డా అంబేద్కర్ ని అవమానించడం సిగ్గుచేటు, బేషరతుగా దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బహుజన సమాజ్ పార్టీ కోఆర్డినేటర్ బడంగ్పేట్ మున్సిపాల్ డిప్యూటీ మేయర్ ఇబ్రామ్ శేఖర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ గురించి మాట్లాడే అర్హత అమిత్ షా కు లేదని అన్నారు. తనకు రాజకీయ భవిష్యత్తు ప్రసాదించిందే బారత రాజ్యాంగం అని గుర్తు చేశారు. దేశంలో అందరూ బాబాసాహెబ్ కు రుణపడి ఉండాలని ఆకాంక్షించారు. పేదల కోసం, అస్పృశ్యతను లేకుండా చేయడం కోసం, అందరూ సమానమే అని సమానత్వాన్ని పొందుపరిచిన అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు అమిత్ షా రాజ్యాంగ బద్ధంగా వచ్చిన పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి పార్టీ ద్వారా, రాజకీయ రిజర్వేషన్లు అనుభవిస్తున్న ఎస్సీ, ఎస్టీల ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు నోరుతెరిచి మాట్లాడకపోవడం దారుణ మన్నారు. మీరు మొదటగా ఋణపడాల్సింది అంబేద్కర్ కే తర్వాతే మీ పార్టీలు, మీరు ఒక వేల అంబేద్కర్ ఆలోచనలను బలపరచాలని నట్లయితే మీరు ఈ రోజు అనుభవిస్తున్న రాజ్యాంగ ఫలాలు మరియు సౌకర్యాలు భవిష్యత్ రోజుల్లో మీ పిల్లలకు దూరమయ్యే ప్రమాదం ఉంది అని తెలిపారు. ఇదే సిద్ధాంతం కాంగ్రెస్ , భారత రాష్ట్ర సమితి, టీడీపీ పార్టీలలో ఉన్న నాయకులకు కుల సంఘాల నాయకులకు మరి ముఖ్యంగా రిజర్వేషన్ ఫలాలు అనుభవిస్తున్న ఉద్యోగస్తుల స్పందన రావాలన్నారు. మీ దారుణం మీ నిర్లక్ష్యం వైకరే అమిత్ షా లాంటి వారు అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం, మనపై మన బిడ్డలపై దాడులు జరగడానికి ప్రధాన కారణం మన్నారు. మీ నిర్లక్ష్య వైఖరే కావున మన స్పందన బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనకు అనుకూలంగా ఉండడమే రేపటి మన బిడ్డల భవిష్యత్ కు పునాది. ఇదే పనిని బహుజన సమాజ్ పార్టీ చేస్తుంది అందుకు కుమారి మాయావతి కి దేశ ప్రజలందరి తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్, రాష్ట కార్యదర్శి గ్యార జగన్ , జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు, అసెంబ్లీ అధ్యక్షుడు బహుగుణ నాయక్, జిల్లా నాయకులు, బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు భారత ప్రభుత్వ విప్ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి ఆహ్వానం

★ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహావిష్కరణ

బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 24): డిసెంబర్ 28న జరిగే శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహవిష్కరణకు బిజెపి నేతలు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు భారత ప్రభుత్వ విప్ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ లో డిసెంబర్ 28 తారీకున శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహవిష్కరణకు కమిటీ అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి తో పాటు బిజెపి సీనియర్ నాయకుడు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... అన్ని కులాలను సమానత్వం బోధించే 400 ఏళ్ళ క్రితమే జరగబోయేఅన్నిటిని రూపంలో తెలియపరిచిన మహానుభావుడని వారి కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం ఎంతో ఆనందకరమని కమిటీ కార్యవర్గ సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ వైస్ చైర్మన్ సోమోజు నరేంద్ర ఆచారి,కోశాధికారి కలకొండ శ్రీనివాస్ చారి, కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవరకొండ లక్ష్మణ్ చారి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధితో నిరుపేదల్లో భరోసా

## – మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24): అనారోగ్యంతో బాదపడుతూ ఆధునిక వైద్యం చేయించుకుంటున్న నిరుపేదలను ఆదుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి భరోసా నింపుతున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గంలోని వేలాది మంది పేదలకు ప్రభుత్వం లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన శెవ్వ సోమేష్ అనారోగ్యంతో బాదపడుతూ హైద్రాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన సోమేష్‌కు ప్రభుత్వం ద్వారా వైద్యఖర్చులు మంజూరుచేయించేలా చూడాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి కోరికమేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి బాధితుడితో ముఖ్యమంత్రి సహాయనిధికి దరకాస్తు చేయించారు. ఈ మేరకు సోమేష్‌కు ప్రభుత్వం మంజూరు చేసిన 24వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కును మంగళవారం కొల్కులపల్లి మాజీ కోఆప్షన్ సభ్యులు మారంపల్లి సోమయ్య,, గ్రామస్థులతో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు చంద్రయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్, మహేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.21.41 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం తెలిపిన కౌన్సిల్

గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24) : నార్సింగి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ స్పష్టంచేశారు. ఈ మేరకు ఎప్పటికప్పుడు కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహిస్తూ అందరినీ సమన్వయం చేసుకొని పని చేస్తున్నట్లు వివరించారు. అందులో భాగంగా మంగళవారం కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించి రూ. 21.41 అభివృద్ధి పనులకు ఆమోదం తెలుపుకున్నారు.అందులో సీసీ రోడ్డు పనులకు రూ. 1.35 కోట్లు, బీటీ రోడ్డు పనులకు రూ. 0.62 కోట్లు, డ్రైనేజీ పనులకు రూ. 1.4 కోట్లు, కమ్యూనిటీ హాల్ పనులకు రూ. 6.65 కోట్లు, వైకుంఠధామాలకు రూ. 0.5 కోట్లు, వీధిదీపాలకు రూ. 0.7 కోట్లు, ప్రహరీ గోడ లకు రూ. 0.35 కోట్లు, జంక్షన్ డెవలెప్‌మెంట్ పనులకు రూ. 0.5 కోట్లు, సానిటేషన్ పనులకు రూ. 1.03 కోట్లు, వాటర్ పైపులైన్ పనులకు రూ. 4.69 కోట్లు, చెత్త తరలించేందుకు రూ. 2 కోట్లు, అంచనా వ్యయం రూ. 1.62 కోట్లుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మేరకు కౌన్సిల్ సభ్యులు బడ్జెట్‌ను ఆమోదించారు. అనంతరం మున్సిపల్‌చైర్మెన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రధాన ఉద్దేశ్యంగా పని చేస్తున్నామని వివరించారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ గోపాల విజయ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణమోహన్‌రెడ్డి, కే.నరేష్ కుమార్, అధికారులు, యోగేష్, శ్రీనివాస్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన ఎంపిడిఓ కుసుమమాధూరి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24): రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు చేపట్టిన ఇంటింటి సర్వేను మంగళ వారం ఆమనగల్లు మండలం కోనాపూర్ గ్రామంలో ఎంపిఓతో కలిసి ఎంపిడిఓ కుసుమమాధూరి పరి శీలిం చారు. ఈసందర్భంగా సర్వే అధికారులు, ఇందిరమ్మ కమిటి సభ్యుల తో సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వేను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు మంజూరుకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఉద్యోగ ఉపాధి నిమిత్తం హైద్రాబాద్ లాంటి దూరప్రాంతాల్లో నివాసాలు ఉంటున్న వారికి వారి స్వగ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నమోదుకు ఈనెల 26వరకు గడువు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే అధికారులు, ఇందిరమ్మ కమిటి సభ్యులు , గ్రామస్థులు ఉన్నారు.

### డిజిటల్ విధానం, వర్చువల్ విచారణ ద్వారా వినియోదారులకు

# న్యాయం చేకూర్చేలా అవగాహన కల్పించాలి...

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్






వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24): డిజిటల్ విధానము, వర్చువల్ విచారణ ద్వారా వినియోగదారులకు న్యాయం చేకూర్చేలా అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ రేట్ లోని పౌరసరపారాల అధికారి కార్యాలయంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 24న జరుపుకునే జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ....

ప్రతి పౌరునికి వినియోగదారుల హక్కుల గురించి తెలియజేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వినియోగదారుల సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. వినియోగదారుల హక్కులకు ఎటువంటి భంగం కలగకుండా, వారికి న్యాయం చేకూర్చే దిశగా అధికారుల పని చేయాలని ఆయన తెలిపారు. వినియోగదారులకు జాతీయ వినియోగదారుల దినోత్సవం పై అవగాహన కల్పిస్తూనే వారి యొక్క ఉద్దేశాలను, సూచనలు, సలహాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, ఎస్సిడబ్ల్యూడిఓ మల్లేశం, తూనికలు కొలతలు శాఖ జిల్లా అధికారి రియాజ్, చౌక ధరల దుకాణాల సంఘం జిల్లా అధ్యక్షుడు జూకా రెడ్డి, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డుపైన ఎమర్జెన్సీ చికిత్స చేసిన

# మా శారద హాస్పిటల్ డైరెక్టర్

### డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి

మర్పల్లి,మేజర్ న్యూస్ (డిసెంబర్ 24): మర్పల్లి మండలం కోత్లపూర్ గ్రామంలో వాటర్ మ్యాన్ గా పని చేస్తున్న రాచయ్య తన సైకిల్ మీద వెళ్తుండగా ట్రాలి ఆటో వచ్చి ఆక్సిడెంట్ చేయగా తలకు, కాలికి గాయం తగిలి రక్తం కారుతుంటే అదే మార్గంలో వెళ్తున్న వికారాబాద్ మా శారద హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి తన కారులో ఉన్న ఎమర్జెన్సీ మెడికల్ కిట్‌ను తీసి వెంటనే ప్రథమ చికిత్స చేసి తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తించారు.



# బాలసదనంలో మిట్ట పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### విద్యార్థులందరికీ నూతన వస్త్రాలు పంపిణీ చేసిన మిట్ట పరమేశ్వర్ రెడ్డి




పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 24). బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకుని మంగళ వారం మండల పరిధిలోని లొంక క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పరిగి పట్టణంలోని బాలసదనంలోని విద్యార్థులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. జన్మదినం సందర్భంగా కొత్త బట్టలు పంపిణిం చేయడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పెంటయ్య గుప్త, కోళ్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.




### నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్న గారి

# పరశురాం రెడ్డికి ఘన సన్మానం...

### శ్రీనివాస హిల్స్ కాలనీవాసి పివీ మహేందర్ గౌడ్






పరిగి రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్24) :పరిగి మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైనటువంటి భూమన్న గారి పరశురాం రెడ్డిని శ్రీనివాసా హిల్స్ కాలనీలోని కాలనీవాసులందరూ కలిసి ఘనంగా సన్మానించరు ఈ సందర్భంగా శ్రీనివాస హిల్స్ కాలనీ ఆధ్వర్యంలో పివి మహేందర్ గౌడ్ మాట్లాడుతూ మా యొక్క కాలనీ వాసులు మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎన్నికైనందుకు మేము ఎంతో గర్వపడుతున్నామని శ్రీనివాస కాలనీకి సంబంధించిన సిసి రోడ్లు డ్రైనేజీ కరెంటు సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్న గారి పరశురాం రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస హిల్స్ కాలనీకి సంబంధించిన అన్ని పనులు శ్రద్ధగా దగ్గర ఉండి చేపిస్తానని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తో మాట్లాడి శ్రీనివాస హిల్స్ పలు అభివృద్ధి కార్యక్రమలు చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పివి మహేందర్ గౌడ్, శ్రీశైలం,బుగ్గారెడ్డి ,చక్రవర్తి ,పాండురంగ చారి, జయప్రకాష్, కురుమారెడ్డి ,జ్యోతి శ్రీకాంత్ కర్ణమచితరావు ,రాజు, తిరుమలేష్ ,మోహన్, శ్రీనివాస్ మేస్త్రి శ్రీనివాస్ మేస్త్రి, ఆంజనేయులు, కృష్ణయ్య, రాఘవేందర్ రెడ్డి, ఉప్పరి కృష్ణ, సైదుపల్లి రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### దేశంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి

# కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి




ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 24):కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులబాద్ గ్రామంలో రైతు సమన్వయ సహకార పొదుపు సంఘం ఆధ్వర్యంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు-సభ్యులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూసార పరీక్షల కార్డులు ఫసల్ బీమా యోజన వంటి పథకాలు అమలు చేయడం లేదని, కేంద్ర ప్రభుత్వం విదేశాల నుంచి దిగుమతి అన్న పప్పు దినుసులు పామాయిల్ వంటి పంటలకు సబ్సిడీ అందిస్తున్నప్పటికీ వాటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించకపోవడం బాధాకరమన్నారు.పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా వాటిని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ప్రోత్సాహకాలను కూడా ఇక్కడి రైతులకు చేరవేయడం లేదని,నాబార్డ్ ఆధ్వర్యంలో రైతులకు పరపతి సహాయం తక్కువ వడ్డీకే అందజేస్తున్నట్లు తెలిపారు.

అదేవిధంగా పండించిన పంటలను నిల్వ చేయడం కోసం గిడ్డంగుల నిర్మాణానికి ఇతోదికంగా సహాయం చేస్తున్నదనీ, ఎరువుల పిచికారి ప్రపంచవ్యాప్తంగా అమలులో 80 డ్రోన్లను కూడా త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయనున్నదని,రైతులు కూడా పర్యావరణహితం కోరుతూ క్రిమిసంహార మందుల వాడకం తగ్గించి సేంద్రీయ వ్యవసాయం వైపు మల్లాలని కోరారు.దేశ ఆర్థిక, సమాజంలో వెన్నుముక వంటి వ్యవసాయాన్ని పండగలా చేస్తూ రైతును ధనికుడిని చేయడంలో మోడీ విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రైతు అధ్యక్షులు సంజీవరెడ్డి, శంకరప్ప, గట్టగల్ల రవి, మండల ల రైతు సంఘాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# మోత్కూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే



దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24)ః దోమ మండలపరిధిలోని మోత్కూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ మంగళవారం మోత్కూర్ గ్రామపంచాయతీ కొత్త కాలనీలో సర్వేలో భాగంగా గ్రామపంచాయతీ సెక్రెటరీ రవీందర్ రెడ్డి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుడు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కె. చంద్రకాంత్, మొగులయ్య. కార్కొండ నరేష్ చాకలి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడ్డ చైన్ స్నాచింగ్ దొంగ

● 10 తులాల బంగారం స్వాధీనం
● వివరాలు వెల్లడించిన ఎస్పీ నారాయణరెడ్డి




వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24): చైన్ స్నాచింగ్ కు పాల్పడుతూ దొరకకుండా తిరుగుతున్న దొంగలను పట్టుకొని 10 తులాల బంగారాన్ని రికవరీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ.... గత కొంతకాలంగా చైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగలను పట్టుకోవడం జరిగిందన్నారు. వికారాబాద్ జిల్లాలోని బొంరాస్ పేట్, వికారాబాద్‌లో, కులకచ్చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సెప్టెంబర్ నెలలో చైన్ స్నాచింగ్ కేసులు నమోద య్యాయి. దీనిని విచారణ జరుపగా హైదరాబాద్ బండ్లగూడకు చెందిన ఏం.డీ జావిద్,మరో మైనర్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వీరు ఒంటరిగా తిరిగే మహిళలే టార్గెట్ గా చేసుకొని దొంగతనాలు చేస్తారన్నారు. సీసీటీవీ ఆధారంగా దొంగలను గుర్తించి, దొంగలు అయిన ఎండి జావిద్, మరో మైనర్ ను కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా, హుంనాబాద్ లోని తేజస్ లడ్జిలో సిసిఎస్ పోలీసులు పట్టుకోవడం జరిగిందన్నారు. వీరు నేరం చేసే విధానం డిఫరెంట్ ఉంటుందని, చైన్ స్నాచింగ్ చేయడానికి ముందుగా వారు ద్విచక్ర వాహనం పైన గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించి, వారి వద్ద పేపర్ స్ప్రే, వేటకుడవలతో వస్తారన్నారు. మహిళల మెడలో ఉండే గొలుసులను అపహరించుకొని పోతారని చెప్పారు.

మరో ట్విస్ట్ ఏంటంటే ఆదివారాలు వీరు దొంగతనాలు నేరాలకు పాల్పడ్డారన్నారు. రాష్ట్రంలో వివిధ పోలీస్ స్టేషన్లో దాదాపు వీరిపై సుమారు 15 వరకు కేసు నమోదయి ఉన్నట్లు తెలిపారు. దొంగలను అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు. దొంగలను పట్టుకోవడంలో కేసును చేదించడంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ బలవంతయ్య, అన్వర్ పాషా, హెచ్సిఎస్ చెన్నయ్య గౌడ్, జనార్ధన్, శివకుమార్, పిసిఎస్‌లు కృష్ణారెడ్డి, రాఘవేందర్ రెడ్డి, అంజప్ప, రామకృష్ణ లను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులు అందజేశారు.

## క్రిస్మస్ పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి

● మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24): యేసుక్రీస్తు జన్మదినోత్సవమైన క్రిస్మస్ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఆకాంక్షించారు. బుధవారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, యేసుక్రీస్తు కరుణామయుడు, దయామయుడు, ప్రపంచ ప్రజల ఆరాధనకు పాత్రుడని పేర్కొన్నారు. యేసుక్రీస్తు సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, శాంతియుత సహజీవనం, అవధులు లేని త్యాగం వంటి విలువలను బోధించారని, ఇవి ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని కలెక్టర్ తెలిపారు. క్రిస్మస్ పండుగ శాంతి, ఆనందాన్ని చాటే పవిత్రమైన పర్వదినమని, ఈ పండుగను ప్రేమతో, సామరస్యంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.మల్కాజిగిరి జిల్లా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ పండుగ మన మధ్య సామరస్యాన్ని మరింత బలపరచాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రతి పౌరునికి వినియోగదారుల హక్కుల గురించి తెలియజేయాలి

● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24): డిజిటల్ విధానము, వర్చువల్ విచారణ ద్వారా వినియోగదారులకు న్యాయం చేకూర్చేలా అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ రేట్ లోని పౌరసరఫారాల అధికారి కార్యాలయంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 24న జరుపుకునే జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ.... ప్రతి పౌరునికి వినియోగదారుల హక్కుల గురించి తెలియజేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వినియోగదారుల సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. వినియోగదారుల హక్కులకు ఎటువంటి భంగం కలగకుండా, వారికి న్యాయం చేకూర్చే దిశగా అధికారుల పని చేయాలని ఆయన తెలిపారు. వినియోగదారులకు జాతీయ వినియోగదారుల దినోత్సవం పై అవగాహన కల్పిస్తూనే వారి యొక్క ఉద్దేశాలను, సూచనలు, సలహాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, ఎస్సిడబ్ల్యూడిఓ మల్లేశం, తూనికలు కొలతలు శాఖ జిల్లా అధికారి రియాజ్, చౌక ధరల దుకాణాల సంఘం జిల్లా అధ్యక్షుడు జూకా రెడ్డి, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24) :
అయ్యప్ప స్వామి మండల దీక్ష పూర్తి చేసుకొని మంగళవారం ఇరుముడి కట్టుకొని శబరిమలై యాత్రకు బయలుదేరి వెళ్తున్న బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి, ఆయన బృందం

## కలెక్టరేట్‌కు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు




కలెక్టరేట్లో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24) కేంద్ర హోంమంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఏఐసీసీ, టిపిసిసి పిలుపు మేరకు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కు మంగళవారం కందుకూరు కాంగ్రెస్ నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అఫ్జల్ బేగ్, సయ్యద్ అజీజ్, ఢిల్లీ శ్రీధర్, గ్రామ శాఖ అధ్యక్షులు గాదె కుమార్,యాదగిరి, శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇర్విన్‌లో 5 మేకల దొంగతనం – కేసు నమోదు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామానికి చెందిన రాజమోని మల్లేష్ మేకల షెడ్డులో ఈనెల 23న రాత్రి గుర్తుతెలియని దుండగులు ప్రవేశించి 5 మేకలను అపహరించుకువెళ్ళినట్లు మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగదీష్ తెలిపారు. రోజువారి మాధిరిగానే మల్లేష్ తన 11 మేకలు, మూడు చిన్న మేక పిల్లలను సోమవారం రాత్రి షెడ్డులో ఉంచి అర్ధరాత్రి షెడ్డును పరిశీలించగా మేకలు, మేక పిల్లలు ఉన్నాయని, మంగళవారం తెల్లవారుజామున వెళ్ళి షెడ్డులో చూడగా 5 మేకలు కనిపించలేదని బాధితుడు మాడ్గుల పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సి.ఐ వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

అదేవిధంగా మంగళవారం మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి – ఇర్విన్ రహదారిలో వాహనాల తనిఖీ చేసి పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలతో పాటు మరో 2 వాహన దారులకు ఛలాన్ విధించినట్లు సి.ఐ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన దారులంతా విధిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులంతా తప్పనిసరిగా హెల్మెట్ ధరించడంతో పాటు వాహనానికి సంబంధించి పత్రాలు కలిగివుండాలని, లేనిపక్షంలో వాహనాలను సీజ్ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని సి.ఐ జగదీష్ పేర్కొన్నారు. వాహనాల తనిఖీ కార్యక్రమంలో పోలీసు ఉద్యోగులు పాల్గొన్నారు.


వాహనాల తనిఖీలో మాడ్గుల సి.ఐ జగదీష్, పోలీసులు

## ముఖ్యమంత్రి సహాయనిధితో పేదలకు మెరుగైన వైద్యం

● టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్


ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కును అందజేస్తున్న టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24): ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు. మంగళవారం మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన సింగం అనసూయకు రూ.60 వేలు వైద్య నిమిత్తం మంజూరైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల సమస్యలను అర్థం చేసుకొని వారికి తక్షణ సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారుల్లో ఆనందం కలిగిస్తాయని అన్నారు. మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, లక్ష్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కటికల గోపి ముదిరాజ్, సింగం కృష్ణమూర్తి, జయల పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

● యాలాల గ్రామనికి ఆదర్శంగా తీర్చిదిద్దుతా ఎమ్మెల్యే



యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 24): మండలం పరిధిలోని యాలాల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కృషితో తాండూరు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి ప్రత్యేక చోరువతో సీసీ రోడ్ పనులను వికారాబాద్ జిల్లా మాజీ కో అప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ నాయకులతో కలసి ప్రారంభించారు పేరి శ్రీనివాస్ రెడ్డి,గ్రామ కమిటీ యూత్ కాంగ్రెస్ గౌరవ అధ్యక్షులు మారుతి,ఉపాధ్యక్షులు శేఖర్, హన్మంతు, గాండ్ల చంద్రకాంత్, నర్సిములు, హర్షవర్ధన్, నర్సిములు, ప్రకాష్, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్టేది..?

▶▶ చర్యలు తీసుకోవడంలో వైఫల్యం చెందుతున్న అధికారులు ▶▶ సాక్షాత్తు మున్సిపల్ వైస్ చైర్మెన్ ఇలాఖాలో నిర్మాణాలు

▶▶ ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24) : నార్సింగి మున్సిపాలిటీలో అధికారుల నిర్లక్ష్యం తారాస్థాయికి చేరింది. ప్రజా ప్రతినిధుల సహకారం, అధికారుల ప్రోత్సాహంతో మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తూ అక్రమ నిర్మాణాలకు అన్ని విధాలా సహకరిస్తున్నారంటూ ప్రజలు మండిపడుతున్నారు. మున్సిపల్ అధికారులే దొంగకు తాళంచెవిలు ఇచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. సాక్షాత్తు మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ ఇలాఖాలో అక్రమ నిర్మాణాల జోరు పెరిగిపోతున్నా చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్‌లో ఉన్న 250 గజాల స్థలాల్లో అక్రమార్కులు అడ్డగోలుగా నిర్మాణాలను చేపడుతున్నారు. లక్షల్లో ముడుపులు తీసుకొని ఈ నిర్మాణాలు కొనసాగిస్తున్నారంటూ ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిసుతన్నాయి. ప్రజల ఆరోపణలను నిజం చేసేలా అధికారులు అక్రమ నిర్మాణాల జోలికివెళ్లడం లేదు. అధికారులు నచ్చిన వారికి సహకరిస్తూ నచ్చని వారిపై చర్యలు తీసుకుంటున్నారంటూ ప్రజలు మండిపడుతున్నారు. నచ్చితే ఎవరైనా నిర్మాణాలు ఎంత వరకైనా చేసుకోవచ్చనే విధంగా వ్యవహరించడం గమనార్హం. స్థానికంగా 250 గజాలలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని పెద్ద ఎత్తున ప్రజలు తెలుపుతున్నారు. 250 గజాలలో ఏకంగా 7,8, 9 అంతస్తులను ఇష్టానుసారంగా నిర్మిస్తున్నారన్నారు. అధికారులు అధికారులు నోరు మెదపకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని ప్రజలు తెలుపుతున్నారు. అసలు ఈ నిర్మాణాలకు ఏ అధికారి అనుమతులు ఇచ్చారంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సామాన్యుల నిర్మాణాలపై ఎప్పుడు కన్నేసే అధికారులు అక్రమంగా చేపట్టే నిర్మాణాలను మాత్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇక్కడే కాకుండా ఇతర ప్రాంతాల్లోనూ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునేందుకు ఎవరైనా వస్తే వాటి జోలికి రావద్దంటూ బహిరంగంగా తెలుపుతున్నారని అంతర్గత సమాచారం. దీంతో ఆ వైపుగా అధికారులు వెళ్లడమే మానేస్తున్నారు. దీంతో అక్రమ నిర్మాణదారులకు కాసుల పంట పండుతుంది. మూడు పువ్వులు, ఆరు కాయలుగా దోచుకున్న వాడికి దోచుకున్నంతగా నార్సింగి మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తున్నారు. అక్రమాలను అదుపు చేయాల్సిన ప్రజా ప్రతినిధులు పూర్తిగా సహకరిస్తుండటమే పూర్తిగా విచారాన్ని కలిగిస్తుంది. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



చర్యలు తీసుకోవడంలో అధికారుల జాప్యం...?

నార్సింగి మున్సిపాలిటీలో కేవలం 250 గజాలలో ఏడు అంతస్తులకు పైగా నిర్మాణాలు చేపడుతుంటే ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. మున్సిపాలిటీని అభివృద్ధిచేస్తామంటూ చెబుతూ ప్రజా ప్రతినిధులు ఇలాంటి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. బహిరంగంగానే అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ చర్యలు తీసుకునేందుకు వెళ్లే అధికారులకు హెచ్చరికలు సైతం జారీ చేస్తున్నట్లు తెలుస్తుంది. సాక్షాత్తు మున్సిపల్ వైస్ చైర్మెన్ ఇలాఖాలో సదరు నిర్మాణం పూర్తి చేసుకుంటుండటంతో పలు అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. కోకాపేట్ 250 గజాలలో కనీసం పట్టించుకోవడం లేదని, ఇటు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# దివంగత మాజీ కేంద్ర మంత్రి మల్లికార్జున్ గౌడ్ కు జగదీశ్వర్ గౌడ్ ఘన నివాళులు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : మాజీ ఉమ్మడి రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు డాక్టర్.మల్లికార్జున గౌడ్ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ నివాళులు అర్పించారు.మాజీ కేంద్ర మంత్రివర్యులు,ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు,1969 తెలంగాణ ఉద్యమ నాయకులు కీర్తిశేషులు.డాక్టర్.మల్లికార్జున్ గౌడ్ 21వ వర్ధంతిని పురస్కరించుకుని నల్లగండ్ల గ్రామంలోని వారి (బాబాయ్)సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,శ్రీ కృష్ణ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి బోధించిన శాంతి దూత ఏసుప్రభు : కె.పి. విశాల్ గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మనుషులను ప్రేమించాలని, వారి తప్పులను క్షమించాలని ప్రపంచానికి బోధించిన శాంతి దూత ఏసుప్రభు అని కె.పి. విశాల్ గౌడ్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సిపిఆర్ కాలనీలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఉంద్రు విల్సన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా విశాల్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. ఏసుప్రభు దీవెనలు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరిశుద్ధ సువార్త మందిరం కళావతి నగర్ చర్చి సభ్యులు పాస్టర్ శ్యాంబాబు, మైకేల్, సిహెచ్. రాజు, ఆనంద్, వినోద్, రాజు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్తా : ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

## అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం హామీ ఇచ్చారు. తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ సుమారు 20 శాతం యువత ఉపాధి పొందుతున్న రియల్ ఎస్టేట్ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని ఆ దిశగా మీరు చేసే సూచనలను ప్రభుత్వానికి నివేదిస్తానని అన్నారు. రియల్ ఎస్టేట్ సజీవంగా ఉండాలి అంటే ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉంద ని ,అదేవిధంగా హౌసింగ్ బోర్డు ద్వారా నూతన కాలనీలను ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలని అన్నారు.

ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న అన్ని రకాల రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు సంస్థలు సభ్యులుగా చేరాలని సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల కమిటీలను ఏర్పాటు చేసి అసోసియేషన్ను బలోపేతం చేద్దామని అన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ ఏం నరసయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము రియల్ ఎస్టేట్ రంగాన్ని గుర్తిస్తూ వ్యాపారస్తులకు ఏజెంట్లకు గుర్తింపు కార్డులను ఇవ్వాలని రియల్ ఎస్టేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ,రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేస్తున్న పేద అసోసియేట్లకు ఆరోగ్య కార్డులు అందజేయాలని కోరారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఉండి వివిధ రంగాలలో సమాజ సేవ చేస్తున్న గ్రేటర్ ప్రాజెక్ట్స్ ఎండి సయ్యద్ ఇమామ్, కరుణాకర్లకు అసోసియేషన్ తరపున జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దిరాజు, శ్రీధర్, కార్యదర్శులు లక్ష్మణరావు, బొమ్మ వెంకటేశ్వర్లు, అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రహీముద్దీన్ రవీందర్ గౌడ్ , రియాజ్,కాటేపల్లి జనార్ధన్ ,సెల్ వెంకన్న, నిర్మలారెడ్డి ,సుజాత ,వనజ,, రాజిరెడ్డి, సంతోష్, కరుణాకర్, పేరం వెంకటేశ్వర యాదవ్, తివారి, వెంకటేష్ గౌడ్, జైపాల్ రెడ్డి, కాకునూరు సుధాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకావిష్కరణ...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :కర్నాటి రఘురాములు గౌడ్ రచన విశ్వ శాంతికి ఖురాన్ సందేశం కవిత్వాన్ని విశ్రాంత న్యాయ మూర్తి కాశీ విశ్వేశ్వర్ రావు ఆవిష్కరించారు.సుతారపు వెంకట నారాయణ సభాధ్యక్షత వహించారు.అనుముల ప్రభాకరా చారి రిటైర్డ్ టీచర్ సింగర్ కవి బీ మిద్దె సురేష్ దొంతర బోయిన దైవాదీనం పాల్గొన్నారు.కవి సమ్మేళ్ళనం నిర్వహించారు. గానసభ అధ్యక్షుడు కళా వీ ఎస్ జనార్ధన మూర్తి పాల్గొన్నారు. త్యాగరాయ గానసభలో తెలంగాణ కవుల సంఘం ఈ కార్య క్రమాన్ని నిర్వహించింది.

# అక్రమంగా నిర్వహిస్తున్న కల్లు దుకాణాలను మూసివేయాలి

- గ్రామస్తులు నగేష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, రాములు గౌడ్ - రెండు కల్లు దుకాణాలకే అనుమతులు... అక్రమంగా వెలిసిన ఐదు దుకాణాలు - చెప్పిన పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

సంగారెడ్డి మేజర్ న్యూస్ : రెండు దుకాణాలకే అనుమతులు ఉన్నప్పటికీ మరో ఐదు దుకాణాలలో కల్లు అక్రమంగా విక్రయిస్తున్నారని గ్రామస్తులు నాగేష్ గౌడ్, రాములు, ఆంజనేయులు గౌడ్ లు ఆరోపించారు. మంగళవారం మండలంలోని భానుర్ గ్రామంలో వారు మీడియాతో మాట్లాడుతు గ్రామంలో రెండు కల్లు దుకాణాలకు మాత్రమే అనుమతులు ఉన్నప్పటికీ గ్రామంలో విచ్చలవిడిగా కల్లు విక్రయిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వపరంగా రెండింటికే అనుమతులు ఉన్న ప్రభు గౌడ్, స్వామి గౌడ్, అనంతయ్య గౌడ్, నారాయణ గౌడ్, గంగయ్య గౌడ్ లు వెంకటేష్ గౌడ్ దగ్గర కల్లులు కొనుగోలు చేస్తూ గ్రామంలో విక్రయిస్తున్నారన్నారు. ఎన్నిసార్లు ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, అసలు మమ్ములను పట్టించుకోవడమే లేదని వారు ఆవేదనను వ్యక్తం చేశారు. దుకాణాలను వేరొక వ్యక్తి తమ గ్రామంలో కల్లు దుకాణాలను నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతూ మా పొట్ట కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, వెంటనే అక్రమంగా నిర్వహిస్తున్న దుకాణాలను మూసివేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.



# క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24): ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే క్రిస్మస్ వేడుకలకు ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ప్రార్ధనా మందిరాలైన చర్చిలు శోభాయమానంగా ముస్తాబయ్యాయి. ఈ సందర్భంగా ఆమనగల్లు మున్సిపాలిటి పరిధిలోని ఎంబి ఫిలదెల్ఫియా చర్చితో పాటు ఆకుతోటపల్లి, చింతలపల్లి తదితర గ్రామాలలో చర్చిలను రంగు రంగుల విద్యుద్ధీపాలతో ముస్తాబు చేశారు. బుధవారం ఉదయం నుండి నిర్వహించే క్రిస్మస్ వేడుకలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరై క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలుపనున్నారు.

## జన శిక్షణ అభియాన్ లో కోర్సు పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ

### కార్పొరేషన్ మేయర్ పారిజాత రెడ్డి చేతుల మీదగా అందజేత



బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 24): ప్రజా భవన్లో జన శిక్షణ అభియాన్ లో కోర్స్ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేసిన కార్పొరేషన్ మేయర్ పారిజాత రెడ్డి.మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో గల ప్రజాభవన్లో జనశిక్ష అభియాన్ రంగారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టు మిషన్ బ్యూటీషియన్ కోర్సు పూర్తి చేసిన మహిళలకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నరసింహారెడ్డి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాలలో రాణించాలని స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ శిక్షణ పూర్తి చేసుకొని సర్టిఫికెట్ పొందిన వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్ల గూడెం శ్రీనివాసరెడ్డి, బొల్లపల్లి కుమార్, జన శిక్షణ అభియాన్ డైరెక్టర్ రామ్మోహన్, జన శిక్షణ అభియాన్ సభ్యులు విజయలక్ష్మి, పద్మావతి, మహిళలు పాల్గొన్నారు.

## బడంగ్పేట్ లార్డ్స్ పాఠశాలలో క్రిస్మస్ శుభవేళ్లు




బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 24): లార్డ్స్ బడంగ్పేట్ పాఠశాలలో మంగళవారం క్రిస్మస్ శుభవేళ్లు ఘనంగా నిర్వహించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లార్డ్స్ పాఠశాలను అందంగా ముస్తాబు చేసి విద్యార్థులందరూ ఎరుపు తెలుపు రంగుల దుస్తులు ధరించి విద్యార్థుల బృంద గానంతో యేసుక్రీస్తు జనన దృశ్యాలను చిత్రించే అందమైన స్కిట్ ప్రదర్శించారు. విద్యార్థులు జింగిల్బెల్స్ మరియు మిరమిట్లు గొల్పే శాంతా క్లోజ్ ప్రవేశం విద్యార్థుల ఆనందాన్ని రెండింతలు పెంచిందన్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ముఖ్య అతిథులు లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి హాజరై వారు మాట్లాడారు... విద్యార్థులకు స్కూల్ సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రిస్మస్ ఆనందం వెచ్చదనం ఉత్సాహంతో ప్రతిధ్వనించే పండుగగా ప్రపంచవ్యాప్తంగా ప్రజల హృదయాల్లో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగే పండుగని కొనియాడారు. విద్యార్థులకు బహుమతులు మార్పిడి రంగురంగుల లైట్ల మెరుపులకు అతీతంగా ప్రేమ, ఐక్యతను పెంచే స్ఫూర్తికి సంబంధించిన పండుగని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డిన్ సతీష్, ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, భానురు శ్రీనివాస్ రెడ్డి, ఇన్చార్జి రేఖ సాగర్, ఉపాధ్యాయులు విద్యార్థులు ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధితో పేదల వైద్యానికి భరోసా

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిధితో పేదల వైద్యానికి భరోసా నిలుస్తోందని, నియోజకవర్గంలోని నిరుపేదలందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ తెలిపారు. ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన మనిశేఖర్ గౌడ్ కి 26,000, విజయ గీతంజలి కి 60,000, బి. పద్మా కి 60,000 చెక్కులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొబ్బరంగారావు, సిహెచ్ బుచ్చిరెడ్డి, కూన రాఘవేందర్ గౌడ్, మల్లేష్ యాదవ్, అరుణ్ కుమార్, కె శంకర్, ప్రభాకర్ రెడ్డి, జహంగీర్, సురేందర్ రెడ్డి, శ్రీరాములు గౌడ్, లబ్దిదారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థలో ఆధ్యాత్మిక విద్యను తెచ్చేలా ప్రభుత్వం చొరవచూపాలి

### -ధ్యాన మహాయాగంలో పిరమిడ్ మాస్టర్ అంజయ్య



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24): కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి సమీపంలోని కైలాస్‌పురి మహేశ్వర మహాపిరమిడ్‌లో ధ్యాన మహాయాగం ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ కార్పోలు విజయభాస్కర్‌రెడ్డి, ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సీనియర్ పిరమిడ్ మాస్టర్లు, మోటివేషనల్ స్పీకర్లు పాల్గొని తమ సందేశాల ద్వారా యువతకు అద్భుతమైన ఆత్మజ్ఞానాన్ని అందించారు. అదేవిధంగా ధ్యాన ఉస్మానియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఓయూ రాము పాల్గొని మాట్లాడారు. బ్రహ్మర్షి పత్రీజీ అత్యంత సులువుగా ఆత్మజ్ఞానాన్ని అతి సామాన్యులకు కూడా అందించిన గొప్ప గురువు అని ఆయన కొనియాడారు. మన ఆలోచనలే అన్నింటికి మూలమని తెలియజేసారు. అనంతరం బుద్ధ సీఈవో క్వాంటమ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ మన ఆలోచనలే వాస్తవ రూపం దాలుస్తాయని తెలిపారు. సానుకూల ఆలోచనల ద్వారా ఏదైన సాధించవచ్చునని తెలిపారు. ధ్యాన సాధనతో మన జీవిత ధ్యేయం తెలుస్తుందన్నారు. యువత పరిమిత నమ్మకాలను వదిలిస్తే ఏదైన చేయగలరని సూచించారు. అనంతరం సీనియర్ పిరమిడ్ మాస్టర్ అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఆత్మవిద్యయే అసలైన విద్యఅని. విద్యావ్యవస్థలోకి ఆధ్యాత్మిక శాస్త్రాన్ని తీసురావాలని బ్రహ్మర్షి పత్రీజీ చెప్పేవారని గుర్తుచేసారు. ఈ దిశగా ప్రభుత్వం చొరవచూపాలని అంజయ్య కోరారు. ధ్యాన మహాయాగంలో కళాకారుల నృత్యప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పిరమిడ్ ట్రస్ట్ సభ్యులు, వివిధ ప్రాంతాల ధ్యానులు, ధ్యాన మాస్టర్లు పాల్గొన్నారు.





## ఫోర్జరీ డాక్యుమెంట్లు తయారు చేసి రిజిస్ట్రేషన్‌లు చేస్తున్న వ్యక్తులను అరెస్ట్

హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద అంబర్పేట సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో ఫోర్జరీ డాక్యుమెంట్ తయారు చేసి రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తులను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్మంఘాట్ గ్రీన్ పార్క్ కాలనీకి చెందిన ముడవత్ దీప్లా నాయక్, నందనవనానికి చెందిన కీతవత్ పూల్ సింగ్, అబ్దుల్లాపూర్ మెట్టు కు చెందిన మాచగోని రంగయ్య, బిరాదర్ మారుతి, స్వామి నాయక్, రమేష్ నాయక్ మరి కొంతమంది వ్యక్తులు కలిసి చాలాకాలంగా ఎటువంటి రిజిస్ట్రేషన్లు జరగని ప్లాట్లను గుర్తించి, అట్టి ఫ్లాట్ల యొక్క సీసీ కాపీ ల ద్వారా ఒరిజినల్ డాక్యుమెంట్ లాగా ఫోర్జరీ డాక్యుమెంట్ తయారు చేసి అట్టి డాక్యుమెంట్స్ ద్వారా అమాయకులను మోసం చేసి రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. గండి చెరువు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 183, 186, 187, 188, 189 లాలోని చాలాకాలంగా రిజిస్ట్రేషన్ జరగని కొన్ని ప్లాట్లను వీరు గుర్తించి అట్టి ప్లాట్ ల యొక్క సీసీ కాపీ ద్వారా ఫోర్జరీ డాక్యుమెంట్ తయారు చేసి నకిలీ వ్యక్తుల ద్వారా మరియు ఫోర్జరీ డాక్యుమెంట్ల ద్వారా ఉషాకిరణ్ మూవీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి, మార్గదర్శి ఫైనాన్స్ వారికి విక్రయించారు. వీరు చేస్తున్న మోసంను గుర్తించిన ఒక ఫ్లాట్ ఓనర్ వాణి భర్త శ్యామ్ ప్రసాద్ ఫిర్యాదు పై వారందరిపై కేసు నమోదు చేసి మూడవత్ దీప్లా నాయక్, కితావత్ పూల్ సింగ్ మరియు రంగయ్య లను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించామన్నారు.

## ప్రపంచ శాంతి కోసం...

ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :ఆల్ ఇండియా పీస్ సాలిడార్టీ ఆధ్వర్యం లో రవీంద్ర భారతి లో పుస్తకావిష్కరణ జరిగింది. నట్స్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్ పుస్తకాన్ని సీ ఎం రేవంత్ రెడ్డి ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. కొంపల్లి యాదవ రెడ్డి ఈ పుస్తకాన్ని రచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 50 సంవత్సరాల తన అనుభవాలను అధ్యయనాన్ని రచయిత ఈ పుస్తకం లో రాసారని అన్నారు.చెప్పింది రాసింది ఆచరణలో ఈ రచయిత చూపారని అభినందించారు.సమాజ వ్యతిరేక శక్తులను అడ్డుకునేది కాంగ్రెస్ పార్టీ నేనని ఈ రచయిత గుర్తించి కాంగ్రెస్ పక్షాన నిలిచారని అన్నారు.